సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

78932 44734

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

2,240 కిలోల రేషన్ బియ్యం పట్టివేత

మల్కాపురం : అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దర్ని మల్కాపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్ ప్రాంతానికి చెందిన అచ్చిబాబు, ఏఎస్ఆర్‌కాలనీకి చెందిన కదిరిశెట్టి అప్పలరాజు నిత్యం లబ్ధిదారుల నుంచి రేషన్ బియ్యం సేకరించి, వాటిని రైస్ మిల్లులకు తరలిస్తుంటారు. ఇలా సేకరించిన బియ్యాన్ని గురువారం తెల్లవారుజామున రెండు మినీ వ్యాన్లు ద్వారా తరలించే యత్నం చేశారు. ఆ సమయంలో నైట్ రౌండ్స్‌లో ఉన్న పోలీసులు అనుమానం వచ్చి ఆ రెండు వాహనాలను తనిఖీ చేశారు. పొంతన లేని సమాధానాలు చెబుతుండడంతో ఆ ఇద్దర్ని విచారించగా.. అప్పలరాజు నడుపుతున వాహనంలో 640 కిలో బియ్యం, అచ్చిబాబు తరలిస్తున వ్యానులో 1,600 కేజీల రేషన్ బియ్యం ఉన్నట్టు గుర్తించారు. దీంతో వీరిని అదుపులోకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గౌతమ్‌రెడ్డితో అనీల్‌కుమార్ భేటీ



గౌతమ్‌రెడ్డితో అనీల్‌కుమార్, కార్పొరేటర్ పీవీ సురేష్

మల్కాపురం : వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డిని వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు అనీల్‌కుమార్, 60వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ పీవీ సురేష్‌లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గౌతమ్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో గౌతమ్‌రెడ్డిని సత్కరించారు. ఇటీవల వైఎస్సార్ టీయుసీ జిల్లా అధ్యక్షుడుగా అనీల్‌కుమార్ నియమితులు కావడంతో ఆయనకు గౌతమ్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంట సుందర్‌రావు, భూపతి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

దామెర్ల పేరుతో అవార్డులు ప్రకటించాలి



దామెర్ల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కళా పరిషత్ సభ్యులు

మల్కాపురం : ప్రముఖ చిత్రకారుడు, దామెర్ల రామారావు పేరుతో అవార్డును ప్రకటించాలని విశాఖ చిత్ర కళాపరిషత్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గురువారం బి.ఎస్.ఆర్ భవన్‌లో జరిగిన దామెర్ల శత వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పరిషత్ అధ్యక్షుడు డి.త్యాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిత్రకళా విమర్శకులు సుంకర చలపతిరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అనుసరించి రాజమహేంద్రవరంలో గల దామెర్ల గ్యాలరీని సాంకేతిక శాఖ నుంచి సాంస్కృతిక శాఖకు బదిలీ చేయాలని కోరారు. ముందుగా చిత్రకారుడు దామెర్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ చిత్రకారుడు జి.ఎస్.ప్రకాష్‌ను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఆర్. ఫౌండేషన్ కార్యదర్శి బుజ్జి, సుధాకర్, బంగార్రాజు, పీసీ శేఖర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


క్రికెట్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కరణంరెడ్డి

గాజువాక : గంగవరం గ్రామంలో శుక్రవారం నుంచ వారం రోజులు నిర్వహించనున్న జిల్లా స్థాయి వింబ్‌బాల్ క్రికెట్ పోటీల పోస్టర్‌ను కిక్‌బాక్సింగ్ సంఘం గౌరవాధ్యక్షుడు కరణంరెడ్డి నర్సింగరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూపర్ లెవన్ క్రికెట్ లీగ్ సీజన్-2 పేరుతో నిర్వహించనున్న ఈ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ.30 వేలు, ద్వితీయ స్థానం సాధించిన టీమ్‌కు రూ.20 వేలు, మూడో బహుమతిగా రూ.10 వేలు బహుమతులతోపాటు ట్రోఫీలను అందజేయనున్నట్టు తెలిపారు. వీటితోపాటు బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మన్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను కూడా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహకుడు రాజు, ప్రతినిధులు పి.పాల్రాజు, జి.సతీష్, నాగేంద్ర, కార్తీక్, ధనరాజు, శ్రీను, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

పదిలమైన ప్రణాళికతో చదివితే మీరే విజేత



జీవితంలో ఏదైనా సాధించాలంటే.. కష్టపడి పనిచేయాలి.. విజయం అందేవరకూ సరైన దిశలో నిరంతర కష్టపడుతూనే ఉండాలి. మనిషి తన జీవితంలో కలలు కనాలి.. ఆ కలను నెరవేర్చుకోవడానికి శ్రమించాలి. కష్టపడకుండా ఏ వ్యక్తి తన కలలను నెరవేర్చుకోలేదు. ముఖ్యంగా విద్యార్థులు లక్ష్యం ఏర్పాటు చేసుకుని ముందడుగు వేయాలి. ఈ లక్షణాలు ఉన్నవారు కచ్చితంగా విజయవంతమవుతారు.. పదో తరగతి పరీక్షలు త్వరలో జరగనున్నాయి. తొలిసారిగా పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కాస్త భయం ఉంటుంది. ఆ భయాన్ని పక్కన పెట్టి ఉపాధ్యాయులు చెప్పినట్టు చదువుతూ బద్ధకం, వాయిదా వేసే గుణం వీడితే పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు అందుకోవడం పెద్ద కష్టం కాదు. పదిలమైన ప్రణాళికతో చదివితే మీరే విజేత..పాఠశాలల్లో వంద రోజుల ప్రణాళికతో పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధమయ్యేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారు. పరీక్షల భయం పాగొట్టి..విజేతగా నిలిచేలా తర్ఫీదు ఇస్తున్నారు.

–కంచరపాలెం



కంచరపాలెం ఆర్పీపేట పాఠశాలలో సామార్థ్య పరీక్షలపై ప్రత్యేక శిక్షణ పొందుతున్న విద్యార్థులు

పది పరీక్షలకు సన్నద్ధం

- పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ
- ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు
- వెనుకబడిన విద్యార్థులపై దృష్టి
- ఒత్తిడి లేని చదువులపై అవగాహన
- 100 రోజుల ప్రణాళికతో ముందడుగు
- ఇంటి వద్ద చదివించే బాధ్యత తల్లిదండ్రులదే..
- ఉత్సాహంగా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు





'ఎ' ప్లస్ సాధించే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుడు

ప్రతి విద్యార్థికి పదో తరగతి ఎంతో కీలకం. పబ్లిక్ పరీక్షలంటే వారిలో ఉండే భయాన్ని తొలగించి, ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. మార్చి 17 నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్నట్లు కంచరపాలెం ఆర్పీపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్. శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాల నుంచి ఆంగ్ల మాధ్యమాల్లో 164 మంది సిద్ధమవుతున్నారు. ఇప్పటి వరకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో ప్రీ ఫైనల్ పరీక్షలు పూర్తి కావడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో సబ్జెక్ట్‌ల్లో వెనుకబడిన విద్యార్థులకు తర్ఫీదు నిస్తున్నారు.

భవిష్యత్‌కు ఇదే పునాది

భవితను నిర్దేశించే పరీక్షలు...అందునా జీవితంలో మొదటిసారిగా ఎదుర్కొంటున్నారు. ఇప్పటి వరకు రాసిన పరీక్షలు ఒకెత్తు..పది పరీక్షలు మరో ఎత్తు. దీంతో కాస్త ఒత్తిడి ఉండడం సహజమే. అయితే నిత్యం తర్ఫీదు పొందుతూ ఆత్మవిశ్వాసంతో చదివితే పదో తరగతి ఉత్తీర్ణత సాధించడం పెద్ద కష్టం కాదు. కరోనా కాలంలో చదువులు సక్రమంగా లేకపోవడంతో పునాది కాస్తా మందగించడంతో వీరికి శిక్షణ ఇవ్వడం కాస్తా కష్టతరంగా మారినా..ఆ పరిస్థితిని అధిగమించామని ఉపాధ్యాయులు చెబుతున్నారు. అంతేకాకుండా విద్యార్థులు కూడా చాలా ఉత్సాహంగా పరీక్షలకు సన్నద్ధమవుతున్నారన్నారు. వెనుకబడిన, అనారోగ్యం బారిన పడిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి మరీ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.



విద్యార్థుల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు సూచనలు ఇస్తున్న ఆర్పీపేట ఉపాధ్యాయులు

ప్రత్యేక తరగతులు

టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతుల కోసం 100 రోజులు యాక్షన్ ప్లాన్ తయారు చేశారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలు, ఆదివారం, సెలవు దినాల్లో ప్రత్యేక శిక్షణతో పాటు వెనుకబడి విద్యార్థులకు ఆయా సబ్జెక్ టీచర్లతో సబ్జెక్ అనుమానాలను నివృత్తి చేస్తున్నారు. ఉదయం సాయంత్రం సమయంలో నిర్వహించే తరగతుల్లో పూర్తి స్థాయిలో హాజరయ్యేవిధంగా చేస్తున్నారు. ఒకవేళ విద్యార్థి పాఠశాలకు రాకపోతే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేసి..తరగతులకు హాజరయ్యేలా చూస్తున్నారు. ఉత్తమ ఫలితాల కోసం శ్రమిస్తున్నారు.



ప్రత్యేక తరగతుల్లో అనుమానాలను నివృత్తి చేస్తున్న ఉపాధ్యాయురాలు

పాత ప్రశ్నాపత్రాలను పరిశీలించా



గడిచిన టెన్త్ పరీక్ష పేపర్లను ఎక్కువగా పరిశీలించా. దీంతో ఒక అవగాహన వచ్చింది. ఉపాధ్యాయులు చెప్పిన ప్రణాళికను అనుసరించి చదివితే మంచి మార్కులు సాధించవచ్చు. మా పాఠశాలలో ఫిజిక్స్-గణిత ఉపాధ్యాయులు సందేహాలను నివృత్తి చేస్తున్నారు. మంచి స్కోరింగ్ కోసం అన్ని సబ్జక్టులను చదువుతున్నాను.

–కిల్లి శ్రవంతి, ఆర్పీపేట, ఉన్నత పాఠశాల

ప్రత్యేక శిక్షణ బాగుంది



పాఠశాలల్లో సబెక్ట్ టీచర్లు చెప్పే పాఠాలను శ్రద్ధగా చదువుతున్నా..తరగతిలోనూ, ఇంటి దగ్గర పరీక్షలకు సిద్ధమవుతున్నా.. పరీక్షలయ్యేవరకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు. నా ఏకాగ్రత దెబ్బనికుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పరీక్షల కోసం పాఠశాలలో నిర్దేశించిన సిలబస్‌తో పాటు, డీసీఈబీ స్టడీ మెటీరియల్, ఆల్ ఇన్ వన్‌ను కూడా అనుసరిస్తున్నాను.

–దేవులపల్లి అరుణ, ఆర్పీపేట ఉన్నత పాఠశాల.

పరీక్షలకు సిద్ధంగా ఉన్నా..



ప్రత్యేక తరగతులు పేరిట ఉదయం సాయంత్రం వేళల్లో గణితం, ఫిజిక్స్ సబెక్ట్‌లో సమస్యలను సూక్ష్మపద్ధతితో అర్థమయ్యేలా ఉపాధ్యాయులు చెబుతున్నారు. పాఠశాలలో టీచర్లు అన్ని సబ్జెక్టులు చదివించడం వల్ల నేను పరీక్షలకు సిద్ధంగా ఉన్నా. టార్గెట్ రీచ్ అయ్యేలా చదువు ఇంట్లో అమ్మ పోషక విలువలున్న తేలికపాటి ఆహారం ఇస్తోంది.

–సూరిశెట్టి సిద్దు, ఆర్పీపేట ఉన్నత పాఠశాల.

సబ్జెక్టుల వారీగా చదివిస్తున్నాం



పాఠశాలలో అన్ని సబ్జెక్టులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారు. టెన్త్‌లో మంచి మార్కులు సాధించే విధంగా ప్రణాళిక రూపొందించాం. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం రెండు గంటల పాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. ఇంటి వద్ద కూడా విద్యార్థులు చదివేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాం.

–ఆర్.శ్రీనివాసరావు, హెచ్ఎం, ఆర్పీపేట ఉన్నత పాఠశాల, కంచరపాలెం

గుండె జబ్బులపై అవగాహన



జబ్బులపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి రేవతి



కార్యక్రమంలో పాల్గొన్న ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు

గోపాలపట్నం: అగాహనతో గుండె జబ్బు మరణాలను తగ్గించాలని స్టెమి వైద్యాధికారి డాక్టర్ రేవతి అన్నారు. ఈ మేరకు గురువారం గోపాలపట్నం ఇమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆస్పత్రి సూపరింటిండెంట్ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రేవతి మాట్లాడుతూ ప్రజలకు అత్యంత చేరువగా ఉన్న ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యదర్శులు ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గుండె జబ్బులపై అవగాహన కల్పించాలన్నారు. ఛాతీ నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆయాసం, గుండె దడ,స్పృహ కోల్పోవడం వంటివి జరిగితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. గుండె జబ్బు అని నిర్ధారణ అయితే..రూ 45 వేలు విలువల గల ఇంజక్షన్ ఉచితంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వేస్తారని తెలిపారు. దాని వల్ల ప్రాణాలను నిలబెట్టవచ్చని తెలిపారు. అవగాహన కార్యక్రమంలో పలు విభాగా వైద్యులు, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు, సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

బోరు ఏర్పాటుకు శంకుస్థాపన

మల్కాపురం : జీవీఎంసీ 58వ వార్డు శ్రీరామ్‌నగర్ ప్రాంతంలోని రామాలయం వద్ద బోరుబావి ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. కోరమాండల్ సంస్థ సౌజన్యంతో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు బోరు నిర్మించనున్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో సంస్థ డీజీఎం (హెచ్ఆర్) రెడ్డిపల్లి శ్రీనివాస్‌రావు , భద్రత విభాగ అధికారి కె.శ్రీకాంత్, సీనియర్ మేనేజర్ (హెచ్ఆర్) ఎస్.వెంకటరమణ, ధర్మాల వేణుగోపాలరెడ్డి, రామ్‌నగర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న మోటారు వాహన తనిఖీ అధికారి బుచ్చిరాజు



కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

గోపాలపట్నం: జీవీఎంసీ 88వ వార్డు నరవ విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో రహదారి భద్రత –ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి ఎం.బుచ్చిరాజు రహదారి భద్రతపై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మంది ద్విచక్ర వాహన ఛోదకులే ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ ప్రమాదాల్లో హెల్మెట్ లేకపోవడం ఒక కారణమైతే, అతివేగం మరో కారణమన్నారు. రహదారి భద్రత నియమాలు పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు చిట్టిమి నాయుడు, డాక్టర్ కె.డయానా, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

విద్యార్థిని మృతికి సంతాపం



సంతాపం తెలుపుతున్న ఏయూ రిజిస్ట్రార్ . ధనుంజయరావు తదితరులు

విశాఖ విద్య: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బంగ్లాదేశ్ విద్యార్థిని శేసోటి నాగ్ కుటుంబ సభ్యులను ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయరావు పరామర్శించారు. గురువారం ఏయూకు వచ్చిన విద్యార్థి తల్లిదండ్రులను కలిసి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం విద్యార్థిని చిత్రపటానికి అంజలి ఘటించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతిభవంతురాలైన విద్యార్థిని రోడ్డు ప్రమాదంలో కోల్పోవడం తమకు ఆవేదన కలిగించిందన్నారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ ఆచార్య ఎస్.ఎం .యుగంధర్, ఆచార్య రాజమాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

ఎంవీపీ కాలనీ: ఎంవీపీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి శ్రీకృష్ణ బాయ్స్ హాస్టల్ (పీజీ)లో బుధవారం రాత్రి వెలిగండ్ల కార్తీక్ రాజు (22) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కడప జిల్లా బద్వేల్ మండలంలోని వెంకటసెట్టిపల్లి దరి రాజుపాలెంకు చెందిన కార్తీక్ రాజు గతంలో విజయనగరంలోని ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో కోర్సు పూర్తి చేశాడు. అనంతరం విశాఖలోని ఓ కంపెనీలో జాబ్ కోసం ఇంటర్వ్యూకి కూడా వెళ్లాడు. అనంతరం తిరిగి ఊరు వెళ్లిపోయాడు. ఇటీవల ఉద్యోగంలో చేరమని ఫోన్ రావడంతో నగరంలోని మైక్రోగ్రిడ్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో జనవరి 31న చేరాడు. ప్రస్తుతం ఎంవీపీ కాలనీ అప్పుఘర్‌లోని శ్రీకృష్ణ బాయ్స్ హాస్టల్ (పీజీ)లో ఉంటూ ఉద్యోగానికి వెళ్తున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి రూమ్‌లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అర్ధరాత్రి రూమ్ సభ్యులు కిటికీలో నుంచి చూసి ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియలేదని పోలీసులు తెలిపారు.

ఎల్‌డీసీ నూతన విభాగాధిపతికి అభినందనలు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎల్‌డీసీ) విభాగాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన జనరల్ మేనేజర్ టీకే ఎస్ఆర్ ఠాగూర్‌ను ఎల్అండ్‌డీసీ అధికారులు, కార్మికులు అభినందించారు. ప్రస్తుతం హెచ్ఆర్‌డీ జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఠాగూర్‌కు హెచ్ఆర్‌డీతో పాటు ఎల్‌డీసీకి కూడా విభాగాధిపతిగా నియమించారు. గురువారం ఠాగూర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విభాగం సమస్యలు, చేయాల్సిన కార్యక్రమాలపై ఉద్యోగులతో చర్చించారు.

జూలో ఎలుగుబంటి ఎన్‌క్లోజర్ పునర్నిర్మాణం

ఆరిలోవ : ఇందిరా గాంధీ జూ పార్కులో ఎలుగుబంట్ల ఎన్‌క్లోజర్‌ను అధికారులు పునర్నిర్మిస్తున్నారు. ఇందుకోసం కొద్ది రోజులుగా పనులు జరుపుతున్నారు. జూలో ఎలుగుబంటి ఎన్‌క్లోజర్లు మూడు ఉన్నాయి. వాటిలో సింహాల ఎన్‌క్లోజరు పక్కన ఉన్న ఎన్‌క్లోజరు సుమారు పదేళ్ల క్రితం శిథిలావస్థకు చేరింది. ఇందులో డేక్రాల్‌తోపాటు నైట్‌క్రాల్ కూడా శిథిలమయ్యాయి. దీంతో జూ అధికారులు అందులోని ఎలుగుబంట్లను వేరే ఎన్‌క్లోజరులోకి తరలించి దాన్ని ఖాళీ చేయించారు. సుమారు పదేళ్లుగా ఖాళీగా ఉండటంతో మొక్కలు దట్టంగా పెరిగిపోయి అస్తవ్యస్తంగా మారింది. ఇప్పుడు మళ్లీ దానికి మోక్షం కలిగింది. అధికారులు ఆ ఎన్‌క్లోజరును పునర్నిర్మించి వినియోగంలోకి తీసుకురావడంపై దృష్టి చారించారు. ఇందులో భాగంగా నిర్మాణ పనులు కొద్ది రోజులుగా జరుపుతున్నారు. దీని నిర్మాణం పూర్తయితే ఇందులో మళ్లీ ఎలుగుబంట్లు సందర్శకులను అలరించనున్నాయి.



జూలో నిర్మిస్తున్న ఎలుగు బంటి ఎన్‌క్లోజరు

CHANGE OF NAME

I, **GUDDATI LEELA** W/o. **GUDDATI SATYANARAYANA**, Residing at D.No. 65-3-519, Ganga Nagar, Ex. Service Man Colony, Near Bangaramma Temple, Sriharipuram, Malkapuram, Visakhapatnam - 530011. AP., I submit that my correct name is **GUDDATI LEELA** W/o. **GUDDATI SATYANARAYANA** and My husband correct name is **GUDDATI SATYANARAYANA**, My daughter's correct name **GUDDATI MAHIMA**, & Date of Birth is **28/12/2009.** My Husband Aadhar Card mentioned wrongly **GADETI SATYANARAYANA** Instead of **GUDDATI SATYANARAYANA** and My name is mentioned wrongly **GADETI LEELA** Instead to **GUDDATI LEELA** and also My daughter name is **GADETI MAHIMA** instead of **GUDDATI MAHIMA**. Hence I am giving this affadavit to the concerned School authorities whom may corrected. I have not corrected or misrepresented any fact regarding to my true name and my husband name and my daughter name and her Date of Birth, residential Address etc. all the facts the above mentioned true and correct with best of my knowledge and belief.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

వైజాగ్ వెస్ట్

9912222753, 9705933394

Office mail : sakshiadvtvsp@gmail.com